
మర్కూక్ : నర్సన్నపేటలో దసరా సంబురాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు


చేర్యాల : మల్లన్న ఆలయంలో జంబి పూజ చేస్తున్న అర్చకులు పాల్గొన్న ఈవో తదితరులు


చేర్యాల మండలం ముస్త్యాలలో జంబి పూజ చేస్తున్న సర్పంచ్ ఎల్లారెడ్డి, గ్రామస్తులు


మిరుదొడ్డిలో జంబి చెట్టు చుట్టూ ప్రదక్షణలో శ్రీ సీతారామచంద్రస్వామి సేవా పల్లకీ


రాయపోల్ : దసరా సంబురాల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ మౌనికారాజిరెడ్డి, గ్రామస్తులు


గజ్వేల్‌లో రావణ దహనం చూసేందుకు భారీగా తరలివచ్చిన పట్టణవాసులు

# ఘనంగా దసరా సంబురాలు

జిల్లా వ్యాప్తంగా దసరా పండుగ వేడుకలు సోమవారం అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకొన్నారు. సాయంత్రం సమయంలో డప్పుచప్పుళ్లతో గ్రామస్తులు ఉరేగింపుగా పాలపిట్టను చూసేందుకు ర్యాలీగా బయల్దేరారు. పాలపిట్ట దర్శనం తర్వాత జంబి వృక్షం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పలుచోట్ల రావణాసురుడి దిష్టిబొమ్మలను దహనం చేశారు. గజ్వేల్ పట్టణంలోని మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద రావణాసుర దిష్టిబొమ్మను దహనం చేసేందుకు అధిక సంఖ్యలో పట్టణవాసులు తరలివచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**- జిల్లా నెట్‌వర్క్, అక్టోబర్ 24**


గజ్వేల్‌లోని మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద రావణ దహనం


హుస్నాబాద్ : జంబి పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజితావెంకట్ తదితరులు


మద్దూరు పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహిస్తున్న ఎస్సై షేక్ యూనుస్


కొమురవెల్లి : దసరా వేడుకల్లో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులు


హుస్నాబాద్ టౌన్ : 12వ వార్డులో రావణాసురుడి దిష్టిబొమ్మతో చిన్నారులు


దుబ్బాక టౌన్ : దుబ్బాకలో బొడ్రాయికి పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత, గ్రామస్తులు


కోహెడ : కూరెల్లలో జంబి పూజలో పాల్గొన్న మాజీ ఎంపీపీ శ్రీకాంత్, గ్రామస్తులు


అక్కన్నపేటలో దసరా వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామస్తులు